సాక్షి 24|7
చిత్తూరు
బుధవారం 10-2-2016

# గ్రామ స్వరాజ్యం దిశగా పనిచేయాలి

తిరుచానూరు : దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని, గ్రామస్వరాజ్యం సాధించే దిశగా పంచాయతీరాజ్ సంస్థల ప్రతినిధులు పనిచేయాలని రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. భారత గ్రామీణ అధ్యయన, పరిశోధన అకాడమి(అగ్రశ్రీ), రాజీవ్‌గాంధీ జాతీయ యువజన అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 5 రోజులుగా తిరుపతి యూత్ హాస్టల్లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం తో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో అగరాల ఈశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లోని ప్రజలకు అవసరమైన అన్ని మౌళిక వసతులు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. వాటిని సక్రమమైన మార్గంలో వినియోగించుకుని పంచాయతీల్లో మెరుగైన ఫలితాలు సాధించాల్సిన గురుతర బాధ్యత నేటి పంచాయతీ ప్రతినిధులపై ఉందన్నారు. పర్యావరణ, అవినీతి రహిత సుందర ప్రదేశాలుగా పంచాయతీలను తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధి హామీ కూలీ పురస్కారం అందుకున్న రేణిగుంట మండలం, తూకివాకం పంచాయతీకి చెందిన ఎస్టీ మహిళ వెంకటమ్మను ఘనంగా సత్కరించారు. తరువాత పంచాయతీ ప్రజా ప్రతినిధులు కొన్ని తీర్మానాలు రూపొందించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ వి.హరినాయుడు, తవణంపల్లె ఎంపీడీవో జి.రవికుమార్, అగ్రశ్రీ వ్యవస్థాపకులు డాక్టర్ డి.సుందరరామ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధి హామీ కూలీగా పురస్కారం అందుకున్న వెంకటమ్మను జ్ఞాపికతో సత్కరిస్తున్న డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి